నీటి విడుదలకు అడ్డంకి

- హంద్రీనీవాపై తొలగించని డైవర్షన్ రోడ్డు - శ్రీశైలంలో నీళ్లున్నా మల్యాల నుంచి విడుదలకు ఆటంకం
- 1 నాటికి పరిష్కరిస్తాం : నంద్యాల కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి హంద్రీనీవా సుజల స్రవంతికి అందించాల్సిన నీటికి అడ్డంకి ఏర్పడింది. హైవే పనుల్లో భాగంగా హంద్రీనీవాపై వేసిన డైవర్షన్ రోడ్డు ఇప్పటికీ తొలగించకపోవడంతో శ్రీశైలం జలాశయంలో నీళ్లున్నా హంద్రీనీవాకు నీటి విడుదలకు అటంకం ఏర్పడింది....

హంద్రీనీవాపై వేసిన డైవర్షన్ రోడ్డు

హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల్లో 6.05 లక్షల ఎకరాలకు సాగు, 35 లక్షల జనాభాకు తాగునీరు ఇవ్వాలన్నది ప్రధాన ఆశయం. ఇందులో భాగంగా శ్రీశైలం జలాశయం ఎగువన నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మాల్యాల నుంచి 40 టిఎంసిల కృష్ణా వరద జలాలు ఎత్తిపోయాలి. ఫేజ్-1 కింద మల్యాల నుంచి అనంతపురం జిల్లా జీడిపల్లి జలాశయం వరకు 216.30 కిలోమీటర్ల ప్రధాన కాలువ, 3,850 క్యూసెక్కులు ఎత్తిపోసేందుకు 8 పంపింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. కృష్ణా జలాలు ఉమ్మడి కర్నూలు జిల్లా దాటి అనంతపురం జిల్లాకు చేరాలంటే కర్నూలు-గుంటూరు, హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారులను దాటాల్సి ఉంది. కర్నూలు నగర శివారున బి. తాండ్ర పాడు సర్కిల్ నుంచి ఆత్మకూరు వరకు 65 కిలోమీటర్ల మేర 340సీ నేషనల్ హైవే నిర్మాణం పనులను దాదాపు రూ.1,200 కోట్లతో చేపట్టారు. ఎన్‌హెచ్ఎఐ పర్యవేక్షణలో పిఎస్‌కె కన్స్ట్రక్షన్ కంపెనీ ఈ పనులు చేస్తోంది. రోడ్డు నిర్మాణంలో భాగంగా బ్రాహ్మణకొట్కూరు సమీపంలో హంద్రీనీవా కాలువపై హైవెల్ బ్రిడ్జి నిర్మిం చాల్సి ఉంది. అందులో భాగంగా కాలువపై ఉన్న పాత వంతెనను ధ్వంసం చేసి అక్కడికి పది మీటర్ల దూరంలో కొత్త వంతెన నిర్మాణ పనులు చేపట్టారు. వాహనాల రాకపోకల కోసం హంద్రీనీవా కాలువను ఎర్రగరుసుతో పూడ్చేసి డైవర్షన్ రోడ్డు నిర్మించారు. జూన్ తర్వాత ఏ క్షణమైనా కృష్ణా నదికి వరద వచ్చే అవకాశం ఉందని, వరదొస్తే నీటి ప్రవాహానికి ఇబ్బందులు లేకుండా జూన్ ఆఖరులోగా హైవే బిడ్జి నిర్మాణం పూర్తి చేయడంతో పాటు కాలువకు అడ్డుగా నిర్మించిన డైవర్షన్ క్రాస్ రోడ్డు తొలగించాలని హంద్రీనీవా ఇంజనీర్లు స్పష్టమైన నిబంధనతో అనుమతి ఇచ్చారు. శ్రీశైలం జలాశయం 834 అడుగుల మట్టం దాట గానే మల్యాల నుంచి హంద్రీనీవా కాలువకు కృష్ణా జలాలు ఎత్తిపోసే అవకాశం ఉంది. ఈదఫా డ్యాంకు ముందుగానే వరద పోటెత్తింది. ఈ నెల 23నే 837.80 అడుగులు దాటింది. ప్రస్తుతం 883.50 అడుగులకు చేరుకుంది. హంద్రీనీవా కాలువకు నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా బ్రిడ్జి పూర్తికాకపోవడంతో అక్కడ కాలువను పూడ్చేసి తాత్కాలికంగా నిర్మించిన డైవర్షన్ రోడ్డును ఎన్‌హెచ్ఎఐ తొలగించలేదు. దీనివల్లే మల్యాల ఎత్తిపోతల పథకం పంపులు ఆన్ చేయలేదని ఇంజనీర్లు అంటున్నారు. కాంట్రాక్టు సంస్థ, ఎన్‌హెచ్ఎఐ అధికారులు సకాలంలో బ్రిడ్జి పనులు పూర్తి చేసి కాలువకు అడ్డంగా నిర్మించి డైవర్షన్ రోడ్డును తొలగించి ఉంటే వారం రోజుల నుంచే నీటిని ఎత్తిపోసే అవకాశం ఉండేది. అదే జరిగి ఉంటే కృష్ణా జలాలు కర్నూలు జిల్లా దాటి అనంతపురం జిల్లాకు చేరి ఉండేవి.

1 నాటికి పరిష్కరిస్తాం

మల్యాల నుంచి హంద్రీనీవా నీటి విడుదలకు ఉన్న సమస్యను ఆగష్టు 1 నాటికి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. ట్రాఫిక్ మళ్లించేలా ఏర్పాట్లు చేస్తాం.

- జి.రాజకుమారి, నంద్యాల జిల్లా కలెక్టర్.

వాళ్లు తీయకుంటే..మేమే తీసేస్తాం

జులై 31 నాటికి మాకు హంద్రీనీవా కాలువ ఇవ్వాలి అని ఎన్‌హెచ్ఎఐ వారికి ఆదేశాలు ఇచ్చాము. కాలువపై ఉన్న డైవర్షన్ రోడ్డును వారు క్లీన్ చేయకుంటే మేమే దానిని తీసేసి నీళ్ల వదిలేలా చర్యలు తీసుకుంటాం. వాళ్ల అనుమతితో మాకు సంబంధం లేదు.

- రామగోపాల్, హంద్రీనీవా సుజల స్రవంతి ఎస్ఈ.

ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఎస్పీ బిందు మాధవ్

ప్రజాశక్తి - కౌతాళం

ఉరుకుందలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ బిందు మాధవ్

శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి శ్రావణ మాసోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎస్పీ బిందు మాధవ్ ఆదేశించారు. మంగళవారం పుణ్యక్షేత్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఉత్సవాలకు ఎంతమంది భక్తులు వస్తారు..? దర్శనం కోసం ఏర్పాట్లు ఎలా చేస్తున్నారు..? ఏయే ప్రాంతాల నుంచి భక్తులు వస్తారు.. ఎన్ని వాహనాలు వస్తాయి.. పార్కింగ్ ఎక్కడ ఏర్పాటు చేశారని అధికారులకు అడిగి తెలుసుకున్నారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులు ఏ గేటు ద్వారా ప్రవేశించి, ఏ గేటు ద్వారా బయటికి వస్తారు, భక్తుల రద్దీ పెరిగితే ఎలాంటి చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. పరిసరాల పరిశుభ్రత కోసం ఎంతమందిని కేటాయించారని అడిగారు. 30 మంది సిబ్బంది ఉంటారని దేవాలయ అధికారులు తెలుపగా ఎస్పీ ఆశ్చర్యానికి గురయ్యారు. కేవలం 30 మందితో ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఇంకా సిబ్బందిని పెంచాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ హెచ్‌జి.వెంకటేష్, ఆదోని డీఎస్పీ శివ నారాయణ స్వామి, సిఐ ప్రసాద్ పుణ్యక్షేత్రం పరిసరాల్లో భక్తుల కోసం చేపడుతున్న ఏర్పాట్లను వివరించారు. ఎలాంటి దొంగతనాలూ, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. దేవాలయానికి నలువైపులా సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా కోసిగి వైపు నుంచి ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుందని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాన్ని చూపించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా చూడాలని ఎస్పీ సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఉత్సవాలు విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అంతకుముందే ఎస్పీ బిందు మాధవ్‌కు ఆలయ ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి, ఉప ప్రధాన అర్చకులు మహాదేవ స్వామి, అర్చకులు నాగరాజ్ స్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేపట్టారు. శాలువా, పూలమాలతో సన్మానించారు. సిఐ నాగరాజు యాదవ్, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, దేవాలయ సూపరింటెండెంట్లు మల్లికార్జున, వెంకటేష్ పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

వర్సిటీలో అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న విసి నాయక్

- వర్సిటీ విసి ఎన్‌టికె.నాయక్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని వర్సిటీ వైస్ ఛాన్సిలర్ ఎన్‌టికె.నాయక్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి వెంకట శేషాద్రి పేర్కొన్నారు. మంగళవారం రాయలసీమ వర్సిటీలోవిద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైస్ ఛాన్సిలర్ ఎన్‌టికె.నాయక్, న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి వెంకట శేషాద్రి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్‌కు సంబందించిన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. మనోహర్, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, సెబ్ సిఐ రాజేంద్ర ప్రసాద్, ఆర్‌టిఓ రమేశ్, సిడిపిఒ శారద హాజరయి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల బారినపడకుండా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారునితో పాటు వారితో ప్రయాణించే వారు కూడా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతిఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలని సూచించారు. విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నిషేధానికి సంబంధించిన శిక్షాపరమైన నిబంధనలు, ర్యాగింగ్‌కు పాల్పడిన వ్యక్తులపై భారతీయ శిక్షాస్మృతిలోని సంబంధిత సెక్షన్ల ప్రకారం వారికి జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధిస్తారని తెలిపారు. లెక్చరర్లు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ కొట్కూరు దగ్గర హంద్రీనీవా కాలువలో మట్టిని తొలగించాలి

- తక్షణమే నీటిని విడుదల చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

హంద్రీనీవా కాలువపై బ్రాహ్మణకొట్కూరు దగ్గర నేషనల్ హైవే నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్ బ్రిడ్జిని నిర్మించకుండా హంద్రీనీవా కాలువలో వేసిన మట్టిని తక్షణమే తొలగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా నాలుగు జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 35 లక్షల జనాభాకు తాగునీరు అందించే అవకాశం ఉన్న కాలువలో మట్టి వేయడం ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శమని విమర్శించారు. కాలువలో మట్టి వేస్తుంటే ఇరిగేషన్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్‌లో సరైన వర్షాలు లేక వేసిన పంట సరైన పెరుగుదల లేక రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రైతులకు హంద్రీనీవా కాలువ ద్వారా నీటి సౌకర్యం కల్పిస్తే పంటలు పండించడానికి అవకాశం ఉంటుందని ఆశగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. రైతులకు నిరాశ మిగులుతుందని, దీనికి ప్రధాన కారణం ఇరిగేషన్ అధికారులకు నిర్లక్ష్యమేనని విమర్శించారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి హంద్రీనీవా కాలువలో వేసిన మట్టిని తొలగించి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు శ్రీశైలం నీటితో నిండినా హంద్రీనీవా ద్వారా నీరు విడుదల చేయడానికి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. మట్టిని తొలగించి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- మేయర్ రామయ్య, ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని నగర మేయర్ బివై.రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తెలిపారు. మంగళవారం 19వ వార్డులో షిరిడి సాయి నగర్, నజర్ కాలనీ, అయిషా నగర్, రాంనగర్, నాలుగో తరగతి కాలనీల్లో రూ.2 కోట్లతో అంతర్గత డబ్ల్యుబిఎం రోడ్లు, అలాగే ముజుందర్ నగర్, హౌసింగ్ బోర్డు కాలనీ నుంచి కెసి కెనాల్ యుటి జొహరాపురం రోడ్డు వరకు మేజర్ డిస్పోజల్ డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం కాలనీల్లో మేయర్, ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఎంఇ శేషసాయి, హార్టికల్చర్ ఎడి విజయలక్ష్మి, డిఇఇ రవిప్రకాష్ నాయుడు, ఎఇ జనార్ధన్, ట్యాప్ ఇన్‌స్పెక్టర్ రఫీక్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రాజు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న మేయర్ రామయ్య, ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్‌గా నరసింహులు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్‌గా తెలుగు భాష విభాగాధిపతి నరసింహులును నియమిస్తూ వర్సిటీ వైస్ ఛాన్సిలర్ ఎన్‌టికె.నాయక్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఎకనామిక్స్ విభాగ అధిపతిగా అక్కడే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న శ్రీధర్‌ను నియమించారు.

ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్ : ఆగష్టు 1న నగరపాలక కౌన్సిల్ హాలులో జరిగే స్థాయీ సంఘం సభ్యుల ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం నగరపాలక కార్యదర్శి నాగరాజు, మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఓ జునైద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్, 3 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియలు జరుగుతాయని, తొలిసారి జరుగుతన్న ఈ ఎన్నికల్లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా మని పేర్కొన్నారు. ఓటు వేసే కార్పొరేటర్లకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో క్లర్క్స్ జిఎం శ్రీకాంత్, రామకృష్ణ పాల్గొన్నారు.

బోధనేతర పనుల నుండి మినహాయించాలి

- ఎంఇఓకు యుటిఎఫ్ వినతి

ప్రజాశకి-గూడూరు : ఉపాధ్యాయులను బోధ నేతర నుండి మినహాయించాలని యుటిఎఫ్ నాయకులు మంగళవారం మండల విద్యాశాఖ అధికారి సుశీలమ్మకు వినిత పత్రం అందించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ జీవో నెంబర్ 117 రద్దు చేసి జీవో ఎంఎస్ నెంబర్ 55 ప్రకారం టీచర్లను కేటాయించాలని, అలాగే ఒకటి నుండి 5వ తరగతి ఒకే పాఠశాలను నడపాలని, రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్ ఒకే పరీక్ష విధానాలు అమలు చేయాలని, హైస్కూల్లో రెండు మీడియంలు సమాంతరంగా కొనసాగించాలని కోరారు. హై స్కూల్ నాన్ టీచర్ సిబ్బందిని నియమించాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గూడూరు మండల యుటిఎఫ్ అధ్యక్షులు కాంతారావు, ట్రెజరర్ శ్రీనివాసులు, పాల్గొన్నారు.

నన్ను కేజీబీవీలో చేర్పించండి సారూ.!

ప్రజాశక్తి - సి బెళగల్ : "డిఈఓ సారూ..నన్ను కేజీబీవీలో చేర్పించరూ.!" అంటూ పాసెద్దుల దివ్వవాణి అనే బాలిక వేడుకుంటోంది. తమది ఎమ్మిగనూరు పట్టణం కాగా తల్లిదండ్రులు బెంగళూరుకు వలసెళ్లారని, బెళగల్‌లో అమ్మమ్మ వాళ్ళింట్లో ఉండి అక్కడే ఆరవ తరగతి పూర్తి చేశానని, ఏడవ తరగతి చదవాలంటే అమ్మమ్మ కూడా హైదరాబాద్ వలస వెళ్ళిందని చెబుతోంది. చదువుకోవడానికి ఇబ్బందులు పడలేక ఎలా ఆన్లైన్ చేసుకోవాలో తెలియక బెళగల్‌లో అమ్మమ్మ ఇంటి దగ్గరే ఉంటున్నానని, తనను కెజిబివిలో చేర్పించి చదివించాలని కోరుకుంటోంది.

వైద్య విద్యార్థులకు కుటుంబాల దత్తత

- మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

వైద్య విద్యార్థులకు కుటుంబాలను దత్తత తీసుకోవడం వల్ల ఆరోగ్య సంరక్షణపై అవగాహన పెరుగుతుందని కర్నూల్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నర్సమ్మ అన్నారు. మంగళవారం కుటుంబాల దత్తత కార్యక్రమం కింద కర్నూలు మెడికల్ కాలేజ్ వైద్య విద్యార్థులు ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ హెచ్‌ఒడి డాక్టర్ సుధా కుమారి, సింధియా శుభప్రద పాల్గొన్నారు.

టిడిపిలోకి మాజీ కార్పొరేటర్, కీలక నేతలు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 5వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు జిఎల్‌వి సుజాత, మాజీ కార్పొరేటర్ శేషు యాదవ్, తదితరులు హైదరాబాద్‌లో మంత్రి టి.జి భరత్ సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. మంత్రి టిజి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని నాయకులు గ్రహిస్తున్నారన్నారు. కర్నూలు నగరాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు ముందుకు వెళుతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ మంత్రి టి.జి భరత్ నాయకత్వంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

టిడిపిలోకి చేరుతున్న నాయకులు

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు జిల్లాలో మొదటిసారిగా 13 మండలాలలో పండించవచ్చు అని శాస్త్రవేత్తలు నివేదికలు ఇవ్వడం జరిగిందని జిల్లా ఉద్యాన అధికారి పి.రామాంజనేయులు తెలిపారు. కర్నూలు ఉద్యాన శాఖ కార్యాలయంలో మంగళవారం సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట నాలుగు సంవత్సరాల నుంచి దిగుబడిని ఇస్తుందని 30 సంవత్సరాల వరకు తక్కువ ఖర్చుతో నిరంతర ఆదాయము ఉంటుందని తెలిపారు. ఈ నాలుగు సంవత్సరాలకు కూడా అంతర పంటల ద్వారా రైతులకు ఆదాయం చేపడుతుందని తెలిపారు. ఏపీఎంఐపి పిడి ఉమాదేవి మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటపై క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తి అవగాహన తెచ్చుకొని రైతులకు తగు సమయంలో సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఉపాధి హామీ తరఫున 5 ఎకరాల లోపు ఉన్న రైతు కుటుంబాలకి జాబ్ కార్డ్ ఉన్న రైతులకి పంట నిర్వహణ అయ్యే ఖర్చు ఇవ్వడం జరుగుతుందని ప్లాంటేషన్ మేనేజర్ నందకిషోర్ తెలిపారు. ఏపీఎంఐపీ ఏపీడి రాజా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ నాటే ప్రతి రైతు డ్రిప్ ఇరిగేషన్ తప్పనిసరిగా అమర్చుకోవాలని, డ్రిప్పు ద్వారా అధిక దిగుబడిని పొందొచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్ కుమార్, జిల్లాలోని ఉద్యాన అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ఉద్యాన అధికారి

ఎన్నికైన ఎస్ఎఫ్ఐ మద్దికెర మండల నూతన కమిటీ సభ్యులు

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - మద్దికెర : మద్దికెరలో 23 మందితో కూడిన మండల నూతన కమిటీని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా అధ్యక్షతన ఏర్పాటు చేసినట్లు సిపిఎం మండలకార్యదర్శి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల కోసం పోరాడే నాయకులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. నాయకులు విద్యార్థులకు కోసం సమర్థవంతంగా పోరాడాలన్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా మల్లీబోయిన తరుణ్, కడవల రవికుమార్, ఉపాధ్యక్షులుగా పీరా, వంశీ, హరీ, సహాయ కార్య దర్శులుగా మహబూబ్ భాష, అనిల్ శివను ఎన్నుకున్నట్లు తెలిపారు.

రసం పీల్చు పురుగు నివారణపై అవగాహన

ప్రజాశక్తి - సి బెళగల్ : రసం పీల్చు పురుగు నివారణపై ఏఒ మల్లేష్ కుమార్ మంగళవారం గొల్లలదొడ్డి పొలాల్లో రైతులకు అవగాహన కల్పించారు. పత్తి, కొర్ర, ఆముదం వంటి పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రసం పీల్చు పురుగు నివారణకు ఒక లీటర్ నీటిలో ఆశిటామ ప్రయిడ్ 2 గ్రాములు, ఒక లీటర్ నీటిలో మోనోక్రోటో ఫాస్ 2 ఎంఎల్, ఒక లీటర్ నీటిలో నూనె కాషాయం 2 ఎంఎల్ కలుపుకొని పిచికారీ చేస్తే ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శశికాంత్, వెంకటేశ్వర్లు, కొండన్న, మనోజ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా మలేరియా అధికారి నూకరాజు

ప్రజాశక్తి - పత్తికొండ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి నూకరాజు అన్నారు. మంగళవారం పత్తికొండ పట్టణంలోని రాజీవ్ నగర్ లోని దోమలు పుట్టకూడదు దోమలు కుట్టకూడదు అనే నినాదంతో మలేరియా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్ సుజాత, మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు,ఆరోగ్య పర్యవేక్షకులు రవికుమార్, ప్రకాష్, వరలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి కరుణ, ఆరోగ్యకర్య కర్త కలావతి, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పశువులను రోడ్లపైకి వదిలితే చర్యలు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్ : నగరంలో ఎద్దులు, ఆవులు, గేదెలు, శునకాలు రోడ్లపైకి వదిలితే చర్యలు తీసుకుంటామని నగరపాలక ఆరోగ్య అధికారి విశ్వేశ్వర రెడ్డి యజమానులను హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో విచ్చలవిడిగా సంచరిస్తున్న పశువులను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష ఆదేశాల మేరకు మంగళవారం గోశాలకు తరలించారు.

జగన్ బటన్ నొక్కి మెక్కేసిన సొమ్ము కక్కిస్తాం

- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కెయి కృష్ణమూర్తి

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్ : మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గడిచిన 5 సంవత్సరాల కాలంలో బటన్ నొక్కి మెక్కేసిన ప్రజల సొమ్మును కక్కిస్తామని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఉపముఖ్యమంత్రి కెయి కృష్ణమూర్తి వెల్లడించారు. మంగళవారం జిల్లా టిడిపి కార్యాలయంలో పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరరావుయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. పత్తికొండ నియోజకవర్గంలో చెరువులను నింపుకునేందుకు గాజులదిన్నె ప్రాజెక్టు నుండి నీటిని వాడుకునేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి రైతాంగానికి మేలుచేకూర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.

మాట్లాడుతున్న కెయి కృష్ణమూర్తి

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే దస్తగిరి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆయనకు శాలువాతో, పూల గుచ్ఛంతో సన్మానించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

అందరి సహకారంతోనే మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట : జడ్జి

ప్రజాశక్తి - పత్తికొండ

మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో విద్యార్థుల సహాయ, సహకారాలు చాలా అవసరమని, అలాగే మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో తమ వంతు బాధ్యత వహించాలని పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎంఎస్. భారతి అన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జడ్జి ఎంఎస్. భారతి హాజరయ్యారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాధురి, అధ్యాపక బృందం జడ్జి ఎంఎస్ భారతి కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జడ్జి ఎంఎస్ భారతి మాట్లాడుతూ... విద్యార్థి జీవితం చాలా ముఖ్యమైనదని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. సదస్సులో మండల న్యాయ సేవాధికారి సంస్థ ప్యానెల్ అడ్వకేట్స్ అశోక్ కుమార్, సూరజ్ నబి, న్యాయవాదులు రాజశేఖర్ నాయుడు, వీరేష్, నరసింహులు, కబీర్దాస్, నాగరాజు పాల్గొన్నారు. **కర్నూలు జిల్లా పరిషత్ :** అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని పారా లీగల్ వాలంటీర్ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ వ్యక్తుల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ,నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కే.ఎన్.ఆర్ స్కూల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ కార్యదర్శి లయన్ గోపీనాథ్, ఉప కార్యదర్శి లయన్ చిన్నస్వామి, లయన్స్ క్లబ్ మెంబర్లు, పాఠశాల అధ్యాపకులు, నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ట్రాఫికింగ్ అవగాహన గోడపత్రికను విడుదల చేశారు.

గోడపత్రికలను విడుదల చేస్తున్న రాయపాటి శ్రీనివాస్ తదితరులు

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను అమలు చేయండి

- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి

ప్రజాశక్తి - ఆదోనిరూరల్



మాట్లాడుతున్న ఆండ్ర మాల్యాద్రి

దళిత, గిరిజనుల సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం, సుదీర్ఘ పోరాటం ద్వారా సాధించుకున్న ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం దళితుల వాటాను కేటాయించి అమలు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని సంతేకుడ్లూరు గ్రామంలో ఉన్న ఆర్‌డిటి హాలులో రెండురోజులపాటు జరిగే కెవిపిఎస్ జిల్లాస్థాయి సామాజిక చైతన్య శిక్షణ తరగతుల్లో భాగంగా కెవిపిఎస్ మండల కార్యదర్శి బి.తిక్కప్ప అధ్యక్షతన ప్రారంభ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్ బాబు, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తరాలు మారుతున్నా దేవాలయాల్లోకి దళితులను అనుమతించడం లేదని, ఎక్కడ చూసినా దళితులపై దౌర్జన్యాలు మాత్రం ఆగడం లేదన్నారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.దేవ సహాయం, జిల్లా ఉపాధ్యక్షులు బి.కరుణాకర్, నాయకులు తిక్కప్ప, చిన్న మారయ్య, మండల అధ్యక్షులు మునిస్వామి, గ్రామ నాయకులు వీరేష్, ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు తిమ్మన్న, పట్టణ కార్యదర్శి సుమాల ఆంథోని, కోసిగి మండల కార్యదర్శి రామకోటి హనుమంతు, మంత్రాలయం మండల నాయకులు రాజు, నరసన్న, కౌతాళం మండల నాయకులు తాయన్న, పెద్దలింగప్ప, జయరామ్, హాలహర్వి నాయకులు దేవేంద్ర, ఆస్పరి మండల నాయకులు రవి, గోనెగండ్ల నాయకులు తాయప్ప పాల్గొన్నారు.

ఐదు రోజుల్లో ఉత్సవాలు

- పూర్తికాని ఏర్పాట్లు..!

ప్రజాశక్తి - కౌతాళం

జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి శ్రావణ మాసోత్సవాలు ఐదు రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల ఏర్పాట్లకు ఇటీవల టెండర్లు పూర్తయినా ఏర్పాట్లు మాత్రం పూర్తి కాలేదు.

ఆగస్టు 5 నుంచి శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలకు సుమారు 20 లక్షల మంది భక్తులు పుణ్యక్షేత్రానికి వస్తారు. ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం ఆలయ అధికారులు భారీగా ఏర్పాట్లు చేయాల్సి ఉంది. స్వామివారి దర్శనం కోసం వివిధ ధరలతో కూడిన క్యూలైన్లు, అన్నదానం, టికెట్ల కౌంటర్, తలనీలాలు సమర్పించే కల్యాణకట్ట, స్నానం చేసిన భక్తులు బట్టలు మార్చుకోవడానికి తాత్కాలిక షెడ్లు, గోపురాల ముందు అలంకారాలతో కూడిన పెండల్ వేయాల్సి ఉంది. పుణ్యక్షేత్రానికి నాలుగు వైపుల కోసిగి, ఆదోని, కౌతాళం, హాల్వి రహదారిలో ఆర్చిలు ఏర్పాటు చేయాల్సి ఉంది. లక్షలాది మంది భక్తులు ముడుపులు కట్టుకుని, తాగునీటి సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. దేవస్థానం లోపలి భాగంలో కూడా కూల్డ్రింక్స్ ఏర్పాటు చేసే పెండల్ వేయాల్సి ఉంది. ఉత్సవాలకు చిన్న చిన్న వ్యాపారాల కోసం వ్యాపార సముదాయానికి స్థలాలు కూడా కేటాయించాల్సి ఉంది. ఇప్పటివరకు పుణ్య క్షేత్రంలో ఇలాంటి పనులు ప్రారంభం కాలేదు. వివిధ ప్రాంతాల నుంచి వాహనాల్లో తరలివచ్చే భక్తులకు పార్కింగ్ స్థలాన్ని కేటాయించి ఏర్పాట్లు చేయాల్సి ఉండగా ఈ పనులు కూడా ముందుకు సాగడం లేదు. పుణ్యక్షేత్రం విద్యుత్ అలంకరణ కోసం ప్రతేడాది సుమారు రూ.20 లక్షల వరకు ఖర్చులు అయ్యేవి. విద్యుద్దీపాల అలంకరణతో పుణ్యక్షేత్రం కళకళలాడుతుండేది. ఈ పని కూడా నత్తనడకన సాగుతోంది. ఉత్సవాల కోసం రూ.లక్షలు ఖర్చు చేస్తున్నా కానీ సకాలంలో పనులు పూర్తి కాకపోవడంతో విమర్శలు వినిపిస్తున్నాయి. ఉత్సవాల ఏర్పాట్ల కోసం రెండు, మూడు నెలల ముందు టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తే ఉత్సవాలు ప్రారంభమయ్యేలోపు ఏర్పాట్లు చేయవచ్చని భక్తులు పేర్కొంటున్నారు. అధికారులు టెండర్లు ఆలస్యం చేయడంతో ఉత్సవాల ఏర్పాట్లు కూడా ఆలస్యమవుతున్నాయి.

పూర్తి కాని ఏర్పాట్లు

టెండర్ల ఆలస్యంతో పనులూ ఆలస్యం

- డిప్యూటీ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి హెచ్‌జి.వెంకటేష్

టెండర్లు ఆలస్యం కావడంతో ఏర్పాట్లలో జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే. ఉత్సవాల ప్రారంభం నాటికి ఏర్పాట్లను పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా చూస్తాం.

రసాభాసగా సర్వసభ్య సమావేశం

- సమావేశానికి హాజరైన అనర్హులు

ప్రజాశక్తి - హాలహర్వి

మాట్లాడుతున్న అధికారులు

హాలహర్వి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి నెట్టికంటమ్మ అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం సంత మార్కెట్‌ను తలపించింది. సమావేశానికి ఎమ్మెల్యే విరుపాక్షి, మండలంలోని ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసి, మండల అధికారులు మాత్రమే హాజరు కావాల్సి ఉండగా బయటి వ్యక్తులు వచ్చి సమావేశం మందిరంలో దర్జాగా కూర్చున్నా అడిగే నాథుడే లేడు. మహిళా సర్పంచులు, ఎంపిటిసిల స్థానంలో వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. సమావేశం మొత్తం గందరగోళంగా, మొక్కుబడిగా సాగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బి.విరుపాక్షి సమస్యలు పరిష్కరించడానికి సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మి, ఎఇ శివశంకర్, అధికారులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు ఉండాల్సిన సమావేశంలో అనర్హులు కూర్చున్నారని జడ్‌పిటిసి లింగప్ప తెలిపారు. హౌసింగ్ ఇన్‌ఛార్జీ ఎఇ మాట్లాడుతూ... మండలంలో నాలుగు జగనన్న కాలనీలో ఉన్నాయని, వివిధ స్థాయిలో ఇళ్ల నిర్మాణం జరుగుతోందని, అందుకుగాను బిల్లులు వస్తాయా లేదా అన్నందుకు సమావేశంలో ఉండాల్సిన ప్రజాప్రతినిధులు, వైసిపి కార్యకర్తలతో తనపై ద్వేషించడం తగదని తెలిపారు.

గుండ్లకొండ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

ప్రజాశక్తి- దేవనకొండ

గుండ్లకొండ ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్‌ను సస్పెన్షన్ చేసినట్లు ఎపిఒ కృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ చట్టంలో అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు సామాజిక తనిఖీ అధికారులు ఇచ్చిన నివేదికలో భాగంగా మండలంలోని గుండ్లకొండ ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్‌ను సస్పెన్షన్ చేసినట్లు డ్వామా పీడీ నుంచి ఉత్తర్వులు వచ్చాయని చెప్పారు.

తహశీల్దార్ శేషారెడ్డి బదిలీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సార్వత్రిక ఎన్నికల్లో బదిలీపై వచ్చి విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ శేషారెడ్డి బదిలీ అయ్యారు. నూతన తహశీల్దార్‌గా శేషఫణి రానున్నట్లు సమాచారం. తహశీల్దార్ శేషారెడ్డి బదిలీపై వెళ్తుండగా మంగళవారం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించారని తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ శ్రీదేవి, రీసర్వే అధికారి జ్యోతిర్మయి, రెవెన్యూ అధికారి లక్ష్మన్న పాల్గొన్నారు.

రాజకీయ సన్యాసం ఎప్పుడు..?

- మాజీ ఎమ్మెల్యేకు ఉమ్మి సలీమ్ చురక

ప్రజాశక్తి - ఆదోని


మాట్లాడుతున్న ఉమ్మి సలీమ్

'మాజీ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి కాషాయం దుస్తులు ధరించి సన్యాసం ఎప్పుడు తీసుకుంటారో చెప్పాల'ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఉమ్మి సలీమ్ తెలిపారు. మంగళవారం ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి గెలిస్తే శాశ్వతంగా సన్యాసం తీసుకొని రాజకీయాల నుంచి వైదొలగుతానని మాజీ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి సవాలు విసిరారని తెలిపారు. తమ కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి గెలిచి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి ప్రథమ సమావేశంలోనే ఆదోని నియోజకవర్గ సమస్యలపై గళమెత్తారన్నారు. గెలిచాక కనిపించడం లేదంటూ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆరోపణలు చేయడం విడురంగా ఉందన్నారు. సాయిప్రసాద్ రెడ్డి ఓడిపోయాక ప్రజలకు ముఖం చాటేసి తెలంగాణకు పారిపోయారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 40 రోజుల్లోనే సాయిప్రసాద్‌రెడ్డి సాగిస్తున్న అక్రమ దందాలను బంద్ చేయించినట్లు తెలిపారు. 15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఏనాడూ అసెంబ్లీలో మాట్లాడకపోగా, తమ ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడుతుంటే కుతంత్రాలు చేయడం మంచిది కాదన్నారు. ఎన్నికలకు ముందు విసిరిన సవాలుకు కట్టుబడి సన్యాసం తీసుకోవాలని సూచించారు. తానే కాషాయ దుస్తులు, కమండలం ఇంటికి పంపుతానని తెలిపారు.

ఐదేళ్ల తర్వాత ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు

ప్రజాశక్తి - ఆస్పరి

ఇంటర్ విద్యార్థులకు ఎట్టకేలకు పుస్తకాలు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ విధానాన్ని రద్దు చేసింది. గత 5 ఏళ్లుగా చేతుల్లో పాఠ్య పుస్తకాలు లేక, విద్యార్థులకు బోధన అర్థం కాక అవస్థలు పడేవారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థులకు భరోసా కల్పించింది. అందులో భాగంగానే ఉచిత పాఠ్య పుస్తకాలు, 1400 నోటు పుస్తకాలు, బ్యాగులు వచ్చాయి.

ఆస్పరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

ఆస్పరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు పుస్తకాలు వచ్చాయి. మొదటి సంవత్సరం ఎంపిసి 11, ద్వితీయ సంవత్సరం ఎంపిసి 17, మొదటి సంవత్సరం బైపిసి 23, ద్వితీయ సంవత్సరం బైపిసి 18, మొదటి సంవత్సరం హెచ్ఇసి 9, ద్వితీయ సంవత్సరం హెచ్ఇసి 11, మొదటి సంవత్సరం సిఇసి 13, ద్వితీయ సంవత్సరం సిఇసి 27 మొత్తం 129 మంది విద్యార్థులు చదువుతున్నారు. అధ్యాపకుల కొరత వల్ల విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అధ్యాపకులను నియమించాలని విద్యార్థులు కోరుతున్నారు.

అందరికీ పుస్తకాలు అందిస్తున్నాం

- జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మి నరసింహ

ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్య, నోటు పుస్తకాలు అందరికీ అందిస్తున్నాం. పాఠ్యపుస్తకాలు విద్యార్థుల చేతుల్లో ఉంటే అధ్యాపకులు చెప్పే పాఠాలు సులువుగా అర్థమవుతాయి. ఉచిత పుస్తకాల సరఫరా వల్ల తల్లిదండ్రులపై భారం తగ్గుతుంది. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలి.

విద్యార్థినులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపల్ లక్ష్మి నరసింహ

పంప్‌హౌస్ ధ్వంసం రాజకీయ కుట్రే

- టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

రాజకీయ కుట్రతోనే గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకం పంప్ హౌస్‌ను ధ్వంసం చేశారని టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి విమర్శించారు. మంగళవారం మండలంలోని మాధవరం గ్రామ సమీపంలో ఉన్న పంప్ హౌస్‌ను పరిశీలించేందుకు బయల్దేరిన ఆయన వర్షం రాకతో మాజీ ఎంపిటిసి, టిడిపి నాయకులు అమర్‌నాథరెడ్డి స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. రైతు సంక్షేమం కోసం కృషి చేసే టిడిపి ఇలాంటి వాటిని ఉపేక్షించదని తెలిపారు. రాజకీయ కక్షతో జరిగిన సంఘటనపై విచారణ చేపట్టి నిందితులను అరెస్టు చేయాలని కోరారు. సాగునీటి ప్రాజెక్టుల జోలికి వస్తే ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ధ్వంసం చేసిన పంప్ హౌస్ పునరుద్ధరణకు అయ్యే ఖర్చుపై నివేదిక ఇవ్వాలని ఇఇ భాస్కర్ రెడ్డిని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసికెళ్ళి నిధులు మంజూరు చేయించి పంప్ హౌస్ ద్వారా నీటి విడుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని ప్రాజెక్టులకు నీటిని నింపి రైతులకు సక్రమంగా సాగునీరందించాలని ఎఇ శంకర్‌ను ఆదేశించారు. టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేశప్ప స్వామి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, యువ నాయకులు కృష్ణ మోహన్ రెడ్డి, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, వగరూరు అబ్దుల్ సాబ్, పవన్ కుమార్, తెలుగు యువత కోసిగి మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ, మంత్రాలయం మండల అధ్యక్షులు సాయి, నాడిగేని వీరారెడ్డి, చిన్న తుంబళం సిద్ధప్ప ధని, చిన్న భూంపల్లి మాజీ సర్పంచి నరసింహులు, జంపాపురం మాజీ సర్పంచి కృష్ణా రెడ్డి, సాతునూరు ఉలిగయ్య, నాడిగేని నర్సారెడ్డి, చెట్నిపల్లి తిక్కస్వామి గౌడ్, రవి, లక్ష్మారి రామయ్య, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి యోబు, సుజ్ఞానం, దుబ్బన్న, ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు, నీలకంఠ, నాగేష్, బెళగల్ సర్పంచి రామయ్య, ఉసేని, రాజశేఖర్ రెడ్డి, బసవ లింగప్ప, బాల స్వామి, ప్రకాష్, పేతురు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరులో వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.దావీదు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.నాగమణి, రాష్ట్ర కౌన్సిలర్ జె.ఎల్లప్ప డిమాండ్ చేశారు. మంగళవారం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ లతీఫ్, ఎం.రాజు, అల్లాబకాష్, పరిగె ప్రకాష్ ఆధ్వర్యంలో ఎంఇఒ, ఎంపిడిఒ, తహశీల్దార్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిఒ 117ను రద్దు చేసి ప్రీ ప్రైమరీతో పాటు 1 నుంచి 5వ తరగతులను ఒకే పాఠశాలగా నడపాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్, ఒకే పరీక్ష విధానం అమలు చేయాలని కోరారు. ఉన్నత పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీషు మీడియాలను సమాంతరంగా కొనసాగించాలని తెలిపారు. ఉన్నత పాఠశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. నాయకులు మల్లారి నాగరాజు, బిజి.మాదన్న, నారాయణ, బి.రామాంజనేయులు, హనీఫ్, సుధాకర్, భాస్కర్, చిన్న ఎల్లప్ప, సంజన్న, రామ్మోహన్, కృష్ణ, రామకృష్ణ, తాతయ్య, రామాంజనేయులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు : పాఠశాల విద్యారంగాన్ని కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, జిఒ 117ను రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కౌలన్న, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రశాంత్, భూపాల్, శివకుమార్ డిమాండ్ చేశారు. విద్యారంగ పరిరక్షణ కార్యాచరణలో భాగంగా విద్యాధికారులు సువర్ణల సునియం, రామమూర్తి, డిప్యూటీ తహశీల్దార్ మహేష్, ఎంపిడిఒ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్‌కు వినతిపత్రాలు అందజేశారు. యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్లు రాఘవేంద్ర, లింగన్న, గౌరవాధ్యక్షులు శంకర్ నాయక్, నాయకులు మల్లికార్జున, హుస్సేనప్ప, నిస్సార్ బాష పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

- హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ కృష్ణకుమార్

ప్రజాశక్తి - చిప్పగిరి

లబ్ధిదారులతో మాట్లాడుతున్న కృష్ణకుమార్

ప్రభుత్వం నిరుపేద లబ్ధిదారులకు మంజూరు చేసిన గృహ నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని గృహ నిర్మాణ వర్క్ ఇన్‌స్పెక్టర్ కృష్ణకుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని నేమకల్లు, రామదుర్గం గ్రామాల్లో నిర్మాణంలో గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గృహ నిర్మాణ బిల్లులను సత్వరమే మంజూరు చేస్తుందన్నారు. లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని తెలిపారు. గృహాలు బేస్ మట్టం లెవెల్, లెంటల్ లెవెల్, ఆర్‌సి లెవెల్‌లో ఉన్నా లబ్ధిదారులు పూర్తి నిర్మాణాలు చేసుకుంటే వారికి పూర్తి నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని చెప్పారు. త్వరలోనే ప్రభుత్వం గృహాలు లేని నిరుపేదలకు మళ్లీ అవకాశం కల్పిస్తోందని, ఆ సమయంలో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE : DHONE

O.S.No.350/2023

Andhra Pragathi Grameena Bank
Rep by its Manager Veldurthi. ...Plaintiff

Vs

1) దేశాయి రవింద్రనాథ్ రెడ్డి
తండ్రి సుబ్బారెడ్డి
2) దేశాయి మహింద్ర రెడ్డి
తండ్రి డి.విజయమోహన్ రెడ్డి
Both R/o లక్ష్మీనగరం గ్రామం, (ఎల్.నగరం),
వెల్దుర్తి మండలం, కర్నూలు జిల్లా. ...Defendant

ప్రతివాదులకు సమన్స్

పై దావా వాది బ్యాంకు అప్పు రాబట్టు కొనుటకు గాను దావా దాఖలు చేసినారు. మీరు దావా సమన్స్ తీసుకొనక తప్పించుకొనుచున్నారు. కావున మీరు పై కోర్టు నందు 27-08-2024 వ తేదిన ఉదయం 10.30 గంలటకు మీరు కాని మీ తరపు వకీలు గారు గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోన వచ్చును. లేనంతట మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది:27/08/2024

M.GOPAL REDDY, B.COM, B.L.,
ADVOCATE,
DHONE - 518 222,
NANDYAL DIST.
CELL : 9440557898

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO. 174/2021

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager.
Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

M. lqbalBasha and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి కోర్టు నోటీసు

1. M. lqbalBasha, S/o M.Mastan Sab, Muslim, aged about 59 years, R/oH.No: 1/2834, T.B.P. Colony, Yemmiganur(m) ,Kurnool(dt).
2. D.TejRaj,S/o D. Durgadath, Hindu, aged about 63 years, W/as Office Subordinate, Veterinary Dispensary, Kosigi(M), Kurnool (dt). H.No:110, Devi Apartments, Yemmiganur, Kurnool.
3. S.Mastan Vali, S/o S.MahaboobBasha (Late), Muslim ,Aged about 45 years W/as Veterinary Assit, Vety.Dispensary, Kosigi(m), Kurnool (dt).H.No:1/2849,T. B. P. Colony, Yemmiganur, Kurnool.
4. B.Pulikonda, S/o B.Ranganna(Late), Hindu,aged about 37 years, W/as, office Subordinate, Veterinary Dispensary, Kosigi (M), Kurnool(dt). H.No:5/48, Bodebanda Street, Yemmiganur, Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.42,996/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 4 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO. 155/2023

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager.
Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

M.Avinash, and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 2 గురికి కోర్టు నోటీసు

1.M.Avinash, S/o M.Satyanna, Hindu aged about 30 years, H.No:-18-201,Gonegandla Road,Yemmiganur(M), Kurnool(Dt).
2. K.Siva Sankar,S/o,K.Nagaraju,Hindu aged about 45 Years, W/as-School Asst,Z.P.H.School, Soganur Road, Yemmiganur (M), Kurnool(Dt). H.No:1-1524, Gandhi Nagar,Yemmiganur(M), Kurnool(Dt).

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.93,048/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 2 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO. 71/2023

BETWEEN: M/S Shriram Chits India(P) Ltd, Yemmiganur, Represented by its Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

B.S.Sujatha and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి కోర్టు నోటీసు

1. B.S.Sujatha W/0 B.S.Ravi, Hindu, aged about 42 years, H.No:-12-4888, Kanchigari Street, Adoni (M), Kurnool(dt).
2. P.KARTHAVARAYUDU S/O P.KONDAIAH, Hindu, aged about 45 years, W/as CONDUCTOR -2, A.P.S. R.T.C, STAFF NO [427760], ADONI (M), KURNOOL (DT) R/OH N0-17/837/196/1, KRANTHI NAGAR. ADONI (M), KURNOL (DT)
3.Y.VENKATAIAH S/0 Y.NAGAIAH, HINDU,AGED ABOUT 48 YEARS W/as CONDUCTOR-SG STAFF NO [4259931,A.P.S R.T.C, ADONI (M), KURNOOL (DT) R/O H.NO-9 WARD NO 1, SURYA NAGAR ,BELLARY(DT).
4. G.VIJAY BHASKAR S/O LATE G.GOPAL HINDU AGE ABOUT 33 YEARS W/AS ASST MECHANICE ,STAFF NO –[42855], A. P.S. R.T.C, PATTIKONDA, KURNOOL (DT). HNo:21/404/299, Indira Nagar, OppAnjaneyaswamy Temple, Adoni.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.1,52,401/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 4 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITs
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO. 67/2023

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager.
Legal and power of Attorney Holder. ... DISPUTANT

-Vs-

E.RaviTeja and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1.E.RaviTeja S/o E.Thimmanna , Hindu, aged about 27 years, H.No:-MIG-62, A P H B Colony, Adoni, Kurnool.
2.E.Sunitha D/o E.Thimmanna, Hindu, aged about 36 years, W/as- Senior A ccountant, Municipality, Hindupur, Anantapuram(Dt)., ID NO-1058784, H.No:-MIG-62, A P H B Colony, Adoni, Kurnool.
3. K.Abdul Rawoof S/o K.Moosa Sab Muslim,aged about 60 Years,W/as Assistant of the Tahasildar, Revenue Office, Allur(V), Kurnool. ID NO-0915578.
H.No:-1-423,Bharpet, Adoni, Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.1,24,098/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO.153/2023

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager.
Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

Dasari.Malathi and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి కోర్టు నోటీసు

1. Dasari.Malathi, D/o D.Raju, Hindu aged about 25 years, H.No:-2-68-2, Vemugodu (V), Gonegandla (M), Kurnool (Dt).
2. P. Dora Babu,S/o, P.Solomon,Hindu aged about 48 Years,W/as-S G T, MPP School (Main), Parlapalli (V), Yemmiganur(M), Kurnool (Dt). H.No:9-1830-1, Santhi Nagar, Yemmiganur.
3. M.Khajavali, S/o M.DubbaMabuSaheb, Muslim aged about 46 Years, H.No:2-166, Vemugodu(V), Gonegandla(M), Kurnool(Dt).
4. D.Raju, S/o D.Samanna, Hinduaged about 57 Years, H.No: Vemugodu(V), Kurnool(Dt).

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.1,65,600/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 4 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITs
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO. 66/2023

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager.
Legal and power of Attorney Holder. ... DISPUTANT

-Vs-

CS V. MadhuSudhana Achari, & others ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి కోర్టు నోటీసు

1. CS V.MadhuSudhanaAchari, s/oV. Sheshaiah, Hindu, aged about 52 Years, H.No: 4-10/A, PaturuManchala. Mantralayam(M), Kurnool (dt).
2. Sane.Sudhakar, S/o Sane PeddaPakkir Reddy, Hindu, aged about 40 years, W/as- Driver, Engineering Dept,SriRaghavendraSwamy Mutt, Mantralayam. Kurnool(Dt). H.No:-4-872, Raghavendra Colony, Mantralayam.
3. Karanam Surendra Rao, S/o KaranamParikshith Rao Hindu, aged about 47 Years, W/as- Typist, Executive Engineer, Irrigation Division No-5, Peebbair, Wanaparthy(Dt). H.No:-4-520-5, Vijayeendra Nagar, Mantralayam.
4. G.Sahadevulu, S/o Muddanna Hindu, aged about 55 Years, W/as- Junior Assistant, Irrigation Dept, Peebbair, Wanaparthy(Dt). H.No:-3-34, Yenkam Peta, Mahaboob Nagar(Dt).

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 7,64,458/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 4 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది. 08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO.154/2023

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager.
Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

M.Bheema Reddy and others. ...OPPONENT

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1.M.Bheema Reddy, S/o M.Nagappa, Hindu aged about 45 years, H.No:-15-21-153, Balaji Nagar, KukatPalli,. Hyderabad.
2. J.Thirumalesha, S/o Pompaiah, Hindu aged about 44 Years, W/as-S.G.T,M.P. P.School, Kothakairawadi(V), Nandavaram(M), Kurnool. H.No:1-3037-3, S MT Colony, Yemmiganur.
3.K.Eresha Raju, S/o K.Yellappa, Hindu aged about 45 Years, W/as S.G.T,M.P.P.School (Main), Kotekal (V), Yemmiganur(M),Kurnool (Dt).H.No:1 1726-1, Gandhi Nagar, Yemmiganur.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.71,566/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO. 160/2023

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager.
Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

G.Rama Krishna and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1.G.Rama Krishna, S/o G.Nagappa, Hindu aged about 68 years, H.No:-17 138, Chowdeswari Street, Yemmiganur(M), Kurnool.
2. K.Kishore Kumar,S/o, K.Sudarsan Rao, Hindu aged about 44 Years, W/as-S G T, M P P School, M B Area,Yemmiganur (M), Kurnool(Dt). H.No::1-3526, Pompannagoud colony, Yemmiganur.
3. S.Khaleel Ahmed, S/o S.Ismail, Muslim aged about 46 Years, W/as Conductor,A P SRTC, Yemmiganur(M), Kurnool(Dt).R/o H.No:17 223, Chowdeswari Street,Yemmiganur.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.15,480/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO. 161/2023

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager.
Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

E.RaviTeja and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1.E.RaviTeja S/o E.Thimmanna , Hindu, aged about 27 years, H.No:-MIG-62, APHB Colony, Adoni, Kurnool.
2. E.Sunitha D/o E.Thimmanna, Hindu, aged about 36 years, W/as- Senior Accountant, Municipal office, Guntakal, Anantapuram(Dt)., ID NO-1058784, H.No:-MIG-62, A PHB Colony, Adoni, Kurnool.
3. K.Abdul Rawoof S/o K.Moosa Sab Muslim,aged about 60 Years, W/as Jr Assistant, Tahasildar Office, Allur(V), Kurnool. ID NO-0915578. H.No:-1-423,Bharpet, Adoni, Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.1,42,102/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION NO. 162/2023

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager.
Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

P.Rukman Basha and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1. P.Rukman Basha,S/o P.Younus, Muslim aged about 38 years, H.No:1-231, Kothatankgeri, Mugathi(V.Nandavaram (M), Kurnool.
2. K.Chennakesavulu,S/o K.ChinnaNaganna, Hindu, Aged about 39 years,W/as-Scientific Asst, E CI L(PO), Hyderabad. H.No:9-2-14-7, Ushodaya Colony, Nagaram Keesara(M), Ranga Reddy(Dt).
3.M.Subhan, S/o M.Dasthagiri, Muslim ,Aged about 33 Years W/as-Technician, South Central Railway, Id No-150134, Kajupeta, Warangal(Dt). H.No:1-208,Bc Colony, Mugathi(V), Nandavaram(M), Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.49,056/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL